

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట
మంగళవారం 25 నవంబర్ 2025 పేజీలు 8

# పల్లెపోరుకు రంగం సిద్ధం





- గ్రామాల్లో ప్రారంభమైన ఎన్నికల సందడి
- నల్గొండ జిల్లాలో సర్పంచ్ ఎన్నికలకు 868 పంచాయతీల, 7000 వార్డులకు ఖరారైన రిజర్వేషన్లు
- జీవో 46 ప్రకారం 50 శాతానికి మించకుండా రిజర్వేషన్ల కేటాయింపు
- బలబలాలను లెక్కలేసుకొని పోటీకి సిద్ధవుతున్న ఆశావాహులు

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** నల్గొండ జిల్లాలో గ్రామ పంచాయతీలను, వార్డు మెంబర్ల రిజర్వేషన్లను ఖరారు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం విధించిన మార్గదర్శకాల మేరకు జీవో 46 ను ప్రమాణికంగా తీసుకొని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఖరారు చేశారు. నల్గొండ జిల్లాలో 868 గ్రామ పంచాయతీలు, 7482 వార్డులకు రిజర్వేషన్లు ఖరారు చేసింది .ఎన్నికల కమిషన్ ఏ క్షణంలో షెడ్యూల్ విడుదల చేసినా ఎన్నికల నిర్వహణకు జిల్లా కలెక్టర్ సారథ్యంలో అధికారులు సిద్ధమయ్యారు. గతంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లతో ఖరారు చేసిన అధికారులు తాజాగా జీవో 46 ప్రకారం మొత్తం రిజర్వేషన్లను 50 శాతానికిమించకుండా చేయడంతో రిజర్వేషన్లు పూర్తిగా తారు మారయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్ స్పష్టంగా ఆదేశాలు జారీ చేయడంతో నల్గొండ జిల్లాలో కలెక్టర్, ఉన్నతాధికారుల సమక్షంలో ఖరారు చేసి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. బీసీలకు కులగణన ఆధారంగా, ఎస్సీ, ఎస్టీ లకు 2011 జనాభా ప్రకారం రిజర్వేషన్లను ఖరారుచేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్, బిజెపి పార్టీలు బలబలాలను లెక్క వేసుకుని పోటీకి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే గ్రామాల్లో ఎక్కడ చూసినా ఎన్నికల సందడి ఏ పార్టీ నుండి ఏ అభ్యర్థిని బరిలో ఉంచుతున్నారనే దానిపై చర్చ లు మొదలయ్యాయి. ఏపార్టీనుండి ఏఅభ్యర్థిని రంగంలో దించుతున్నారని దానిపై చర్చించుకొని పార్టీలు గెలుపొందే అభ్యర్థినిబరిలో దింపేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గ్రామ పంచాయతీల రిజర్వేషన్లు ఖరారై గేజిటు నోటిఫికేషన్ విడుదల కావడంతో ఏ క్షణంలో ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిన ఆ ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు సంబంధించి బ్యాలెట్ బాక్సులు, పేపర్లను అధికారులు సిద్ధం చేసిన విషయం తెలిసింది. గతంలో ఉన్న ఆదేశాల మేరకు జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలు తొలి విడుదల నిర్వహించేందుకు సిద్ధం కాగా, ప్రస్తుతం మారిన ఆదేశాల మేరకు తొలి విడతలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సారథ్యంలో అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణకు సిద్ధమైంది.

### న్యాయం చేయాలని వృద్ధ దంపతులు

# కలెక్టర్‌కు విజ్ఞప్తి



**ఆలేరు, మేజర్ న్యూస్:** ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్స్ ధర్మ రమణమ్మ సోమిరెడ్డి దంపతులు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ దుస్థితిని వివరించారు.దంపతులు మాట్లాడుతూ తాము ఎంతో కష్టపడి సంపాదించిన 12 ఎకరాల వ్యవసాయ భూమిని ప్రేమతో తమ ఇద్దరు కొడుకులకు సమానంగా పంచిపెట్టామని,అయితే ప్రస్తుతం వారు తమ బాగోగులు పట్టించుకోవడం లేదని విన్నవించారు.జీవన భృతి ఇవ్వకపోవడంతోపాటు,తమను విస్మరించడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వెల్లడించారు.ఈ నేపథ్యంలో ఇద్దరు కొడుకులకు ఇచ్చిన భూమిని తిరిగి తమ పేర్లకు మార్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను దంపతులు కోరారు.ఇటీవల వలిగొండ మండలం అరూరు గ్రామానికి చెందిన మరో సీనియర్ సిటిజన్ సమస్యను పరిష్కరించి,కొడుకుకు ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేసినందుకు కలెక్టర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా తమ సమస్యను కూడా దయతో పరిశీలించి న్యాయం చేయాలని అభ్యర్థించారు.

### ప్రజా సమస్యలను సత్వరం

# పరిష్కరించాలి

## యస్పి శరత్ చంద్ర పవార్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యలను తక్షణ పరిష్కరించే విధంగా కృషి చేయడమే లక్ష్యంగా ప్రతి సోమవారం పోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ప్రజల సౌకర్యార్థం జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 33 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై వేగంగా స్పందించి పోలీసు సేవలు అందజేయాలని అధికారులకు యస్పి సూచించారు. ప్రతి ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని, ప్రజల యొక్క ఫిర్యాదులను స్వీకరించడానికి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక విభాగం పని చేస్తున్నదని, ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



## బకాయి బిల్లులపై నివేదిక ఇవ్వండి
## సీఎంతో మాట్లాడి శాంక్షన్ చేయిస్తా

### ఆలయ అభివృద్ధి పనులపై రివ్యూ మీటింగ్ నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి

**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖమంత్రి సోమవారం రోజు దేవస్థానమునకు విచ్చేసి ప్రెసిడెన్సియల్ సూట్ అతిథి గృహం నందు ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి, భక్తుల వసతి, సదుపాయాలకు సంబంధించి వెంకట్రావ్ కార్యనిర్వాహణాధికారి, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఇంజనీరింగ్ అధికారులచే రివ్యూ ఏర్పాటు చేసినారు.ఇట్టి రివ్యూలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్.వెంకట్రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేసి సదుపాయాలు అభివృద్ధి పనులకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి దేవస్థానమునకు సంబంధించి బకాయిలు పెండింగ్ ఏమీ ఉన్న పూర్తి వివరములతో నివేదిక అందజేయుటకు తెలియజేసి ఉన్నారు.అభివృద్ధికి సంబంధించి బకాయి బిల్లులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే క్లియర్ చేయిస్తానని తెలియజేశారు. అదే మాదిరిగా కొండపైన భక్తులు నిద్రచేయుటకు పూర్తిస్థాయిలో డార్మెటరి హాల్స్ నిర్మాణము, హాలో టెంపుల్ సిటీలో దాతల ద్వారా నిర్మాణం చేయబడు అతిథి గృహాలకు సంబంధించి, పెండింగ్ లో యున్న పనులకు సంబందించి , సోలార్ ద్వారా విద్యుత్ ఏర్పాటుకు సంబందించి ప్రణాళికలు రూపొందించి వెంటనే సమర్పించుటకు తెలియజేసినారు. ఇట్టి ప్రణాళికల ప్రకారం గా ముఖ్యమంత్రి (మిగతా వార్త 2వ పేజీలో)

# 100 సంవత్సరాల ఉత్సవాలను జయప్రదం చేయాలి




**చివ్వేంల, మేజర్ న్యూస్:** గద్వేల్ నుండి నవంబర్ 15న బయలుదేరిన బస్సు యాత్ర సోమవారం మండల కేంద్రానికి చేరుకోవడం జరిగింది, బీబీ గూడెం నుండి చివ్వెంల వరకు 100మోటర్ బైక్ ర్యాలీ, తో, ప్రజానాట్యమండలి కళాకారుల ఆటపాటలతో, బస్సు యాత్ర నాయకత్వానికి స్వాగతం పలికారు. చివ్వేంల మండలంలో, మహిళలు కార్యకర్తలు, హారతులు బతుకమ్మలతో, ర్యాలీ నిర్వహించారు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, పశ్య పద్మ, అఖిల భారత యువజన సమైక్య, రాష్ట్ర అధ్యక్షులు, వల్లి ఉల్లా ఖాద్రి, ప్రజానాట్యమండి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉప్పలయ్య పాల్గొన్నారు. జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ మాట్లాడుతూ, 1925 డిసెంబర్ 26న, భారతదేశంలో, కాన్పూర్ పట్టణంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందనితెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వహించి, లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన ఘనమైన చరిత్ర సిపిఐ కుందని, ఎల్లప్పుడూ పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండా మాత్రమేనన్నారు. నేడు మతోన్మాద బిజెపి ఈ దేశంలో, అనేక రకమైన నల్ల చట్టాలను తెచ్చి, కార్మికుల కర్షకుల, హక్కులను కాలరాస్తుందని, మోడీ ప్రజా వ్యతిరేక పాలనకు, చమర గీతం పాడాలన్నారు. , ఈ కార్యక్రమంలో, సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్రకమిటీ సభ్యులు, కొప్పోజు, సూర్యనారాయణ, బీసీ హక్కుల సాధన సమితి, రాష్ట్ర కార్యదర్శి, ధూళిపాల ధనంజయ నాయుడు, మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు, ఉత్సల సృజన, జిల్లా అధ్యక్షురాలు దేవారం మల్లేశ్వరి, కోటమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు, బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ, నాయకులు దంతాల రాంబాబు, శ్యామల అశోక్, రాజారామ్, రేగటి లింగయ్య, పొదిల వెంకటమ్మ, ఖమ్మం పాటి నాగమణి, చివెంలగ్రామ కార్యదర్శి, సంపంగి సతీష్ వెంకటేష్, మహిళలు యువకులు అధిక సంఖ్యలో, పాల్గొన్నారు, ఈ యొక్క కార్యక్రమం, సిపిఐ చివ్వేంల మండల కార్యదర్శి,, ఖమ్మం పాటి రాము అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ నాయకులు నంద్యాల సోమిరెడ్డి, వేముల చిన్న తదితరులు, సంఘీభావం తెలిపారు.

## అభివృద్ధి పనులకు త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

దృష్టికితీసుకెళ్లి బడ్జెట్‌కూడా శాంక్షన్ చేయించి అభివృద్ధి పనులన్నీ పూర్త య్యేలా పూర్తయ్యేటట్లు చూస్తానని తెలియ జేశారు. అధిక సంఖ్యలో భక్తులకు అన్న దానం అందిచుట కొరకు మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేయుటకొరకై మాస్టెర్ ప్లాన్ తయారు చెయ్యాలని దానికి సం బంధించిన విధి విధానాలతో నివేదిక ఇవ్వమని ఆదేశించారు. భక్తులకు సదుపాయాలు కల్పించువిషయంలో ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా అన్నిపనులు త్వరితగతిన పూర్తి చేయించుటకు తెలియ జేశారు. ప్రభుత్వం నుండి అనుమతులు అవసరం ఉన్న యెడల ఎప్పటి కప్పుడు ప్రతిపాదనలు పంపి అనుమతులు మంజూరు చేయించబడునని తెలియజేశారు.

## చేనేత రుణమాఫీ అమలు చేయాలి



**మోత్కూర్, మేజర్ న్యూస్:** స్థానిక ఎన్నికల షెడ్యూలుకు ముందే చేనేత కార్మికుల రుణమాఫీ అమలు చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మోత్కూర్ లో చేనేత కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చేనేత కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన సందర్భంగా స్పందించిన ప్రభుత్వం చేనేత రుణమాఫికి 33 కోట్లు విడుదల చేసినట్లు ప్రకటన చేసి, ఆర్థిక శాఖకు నిధుల విడుదలకు కూడా ప్రభుత్వం ఆదేశాలు ఇస్తునట్లు తెలిపిందని, అది వెంటనే అమలు చేసి కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైతే ఇంకా జాప్యం జరిగే అవకాశం ఉందని, ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించి సుమారు పద్దెనిమిది నెలలు కావస్తుందని, అప్పులు కట్టాలని బ్యాంకు అధికారులు చేనేత కార్మికులను వేదిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం నాయకులు జెల్ల నాందేవ్, జెల్ల సత్యనారాయణ, వడ్డేపల్లి లక్ష్మణ్, చింతకింది సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో పత్యేక పూజలు



**హాలియా, మేజర్ న్యూస్:** హజారిగూడెం గ్రామ శివా లయం సందర్శించి పరమ శివుడిని దర్శనంచేసుకున్న హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ , బ్లాక్ కాంగ్రెస్ నాయకులు కోట నాగిరెడ్డి , పిఎసిఎస్ డైరెక్టర్ గుంటక ధనలక్ష్మి , మాజీ సర్పంచ్ వద్దిరెడ్డి శ్రీనివాసరెడ్డి , సురాకారపు రాంబాబు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని కిష్టాపురం, రత్తిపల్లి,ఎలగలగూడెం గ్రామాలలో సోమవారం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్,మాజీ సర్పంచ్ లు సురిగి చలపతి,మాధగోని రాజేష్ గౌడ్,పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్,పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు తీర్పాలి వెంకటేశ్వర్లు, ఈదులకంటి కైలాస్, మాజీ వార్డు సభ్యులు కట్కూరి లింగస్వామి,గ్రామ సంఘబంధం అధ్యక్షురాలు జ్యోత్స్న,విఓఏలు సుజాత, మనుకుంట్ల నాగేంద్ర,రేషన్ డీలర్ రామచంద్రం,ఫీల్డ్ అసిస్టెంట్ సుదర్శన్,అంగన్వాడీ టీచర్ మంగమ్మ,రాసమల్ల వెంకన్న, చొల్లేటి వెంకటేశ్వర్లు,మునుకుంట్ల మల్లయ్య. మును కుంట్ల గోపాల్. ఉమ్మెత్తల కొండయ్య, నందిపాటి మారయ్య పాల్గొన్నారు.

## మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ సోమవారం గ్రామంలోని మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేసి నట్లు తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,దేవరుప్పల బాలయ్య,ధ్యాన బోయిన బొందయ్య,జేరిపోతుల చంద్రయ్య,విఓఏలు ఉమ సరిత తదితరులు ఉన్నారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి



**కోదాడ, మేజర్ న్యూస్:** ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు ఉద్యోగులు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి సోమవారం తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల సాధన సమితి కోదాడ అధ్యక్షులు పొనుగోటి కోటయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని కలిసి వినతిపత్రం అందజేశారు. 2024 మార్చి నుండి పదవి విరమణ పొందిన వారు నేటి వరకు వారికి రావాల్సిన బెనిఫిట్స్ అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని నెలవారి వాయిదాలు, అప్పులు తీర్చలేక అనారోగ్య సమస్యలతో ఎంతోమంది ప్రాణాలు వదులుతున్నారని తక్షణమే తమ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు. స్పందించిన ఎమ్మెల్యే తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ బాలేమియా, హుస్సేన్ సాహెబ్, అప్పిరెడ్డి, నాగేశ్వరరావు, నరసింహారావు, లక్ష్మీ నరసయ్య, బావ సింగ్, రమేష్ బాబు, జయమ్మ, మణిరాం పాల్గొన్నారు.

## వైన్స్ షాపుపై ఫిర్యాదు



**చింతపల్లి, మేజర్ న్యూస్:** గత రెండు సంవత్సరాల నుంచి సుప్రీం వైన్స్ వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గోడకొండ్ల గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు సోమవారం నల్గొండలోని జిల్లా ఆప్కారి అధికారులకు, కలెక్టర్కు ఫిర్యాదులు చేసినట్లు గోడ కొండ్ల గ్రామానికి చెందిన రహీం , అజీమ్ గ్రామస్తులు తెలిపారు, సుప్రీం వైన్స్ పక్కన సెంటు మైకేల్ స్కూల్, ఈద్గా, అయ్యప్ప గుడి. వీరి వలన భక్తులు, విద్యార్థులు, ప్రజలు ,రైతులు మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో అధికారులకు 100 మీటర్లు చూయించి , 70 మీటర్ల దారి ద్వారా నడిపిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించి అధికారులను తప్పుదోవ పట్టించిన సుప్రీం వైన్స్ పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## బడి ఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలి



**మోత్కూర్, మేజర్ న్యూస్:** బడి ఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలని పాలడుగు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైకమలాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పాలడుగు గ్రామంలో టు జస్టిస్ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వారి సౌజన్యం తో స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో 100 రోజుల ప్రణాళిక లో భాగంగా విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురిమేటి యాదయ్య, ఉపాధ్యాయులు వెంకటగిరి, విజయ , ప్రశాంతి, అంగన్ వాడి టీచర్ విజయ,విద్యార్థులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లను పునఃపరిశీలన చేయాలి



**పాలకీడు, మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లను వెంటనే నిలుపుదలచేయాలంటూ తెలంగాణ రాష్ట్రఎన్నికల కమిషనర్ కు నక్క శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. మండలంలోని మొత్తం 22 గ్రామపంచాయతీలు ఉండగా అందులో ఒక గ్రామ పంచాయతీకి కూడా బీసీలకు కేటాయించలేదు. బీసీ జనాభా అధికంగా ఉన్న చోట్ల కూడా జనరల్ రిజర్వేషన్లు కేటాయించడంతో బీసీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుంద న్నారు. జీవో 46 ప్రకారం రొటేషన్ పద్ధతుల్లో ,బీసీ డెడికేషన్ కమిటీ నివేదిక ప్రకారం బీసీలకు రిజర్వేషన్ లను కేటాయించలేదన్నారు. వెంటనే ఈ రిజర్వే షన్లను నిలుపుదల చేస్తూ పురపరిశీలన చేసి కొత్త రిజర్వేషన్లను కేటాయిం చాలని, లేని పక్షాన తెలంగాణ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయిస్తానన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత నిచ్చి సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలిసి కలెక్టర్ వివిధ ప్రాంతాల నుండి 58 ఆర్జీలను స్వీకరించారు ఈ సందర్భంగా ప్రజా వారిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పట కప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు అందులో రెవిన్యూ శాఖ 41 గ్రామీణాభివృద్ధి శాఖ నాలుగు జిల్లా సంక్షేమ శాఖ రెండు మున్సిపాలిటీ రెండు ఆర్ అండ్ బి ఎక్సైజ్ ఇరిగేషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జిల్లా పంచాయతీ సివిల్ సప్లై ఆర్టీసీ ఎంప్లాయిమెంట్ టీం విద్య శాఖలకు ఒక్కొక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు అంతేకాకుండా వలిగొండ మండల కేంద్రానికి చెందిన రేగు సిద్ధులు తన కుమారునిపై కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు తనకు అన్నం పెట్టకుండా ఇబ్బందులు పెడుతున్న తన కుమారునిపై చర్యలు



తీసుకోవాలని కలెక్టర్ కు విన్నవించుకున్నారు సంబంధిత అధికారులతో మాట్లాడుతూ వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శోభారాణి జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ హౌసింగ్ పీడీ విజయసింగ్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యం..వికలాంగుడితో సబ్‌స్టేషన్ లో విధులు

## కృత్రిమ కాలు, కృత్రిమ కన్నుతో విధులు నిర్వహిస్తున్న ఆపరేటర్

**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** నాగారం మండలం పస్తాల గ్రామానికి చెందిన ఓ ఉద్యోగి వ్యక్తి విద్యుత్ శాఖ నుంచి తొలగించబడి తిరిగి సబ్‌స్టేషన్ ఆపరేటర్‌గా పనిచేస్తుండటం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారితీసింది. ప్రమాదకరమైన సబ్‌స్టేషన్ విధుల్లో పూర్తి కాలు, ఒక కన్ను కోల్పోయిన వ్యక్తిని నిబంధనలకు విరుద్ధంగా నియమించారు.

**70 శాతం కాలిన గాయాలు..కాలు తొలగింపు**

%తెలంగాణ ఏర్పడకముందు రావులపల్లి ఎక్స్‌రోడ్ తండాలోని సబ్ స్టేషన్‌లో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన మూడు సంవత్సరాల పాటు పనిచేసిన శ్రావణ్ కుమార్ సెలవు దినంలో ప్రైవేట్ పనికెళ్లి 11 కేవీ లైన్‌కు తగిలి గాయపడిన ప్రమాదంలో ఆయన 70% కాలిపోయి ఒక కాలును వైద్యులు తొలగించగా, సంబంధిత ఏఈ, ఏడీ, కాంట్రాక్టర్ ఆయనను పూర్తిగా ఉద్యోగం నుండి తొలగించారు. నాలుగు సంవత్సరాలు ఇంట్లోనే ఉన్న అతను నిబంధనలకు విరుద్ధంగా తిరుమలగిరి మండల పరిధిలోని సాలెగూడెం తండా(గుండెపూరి) సబ్ స్టేషన్‌లో మళ్లీ ఆపరేటర్‌గా చేరినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత 12ఏళ్లుగా అదే సబ్ స్టేషన్‌లో కొనసాగుతూ, ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేస్తున్న సమయంలో ఇతనికీ శాశ్వత ఉద్యోగం లభించింది.

**ఇప్పుడు మరో ప్రమాదం.. ఒక కన్ను కోల్పోవడం**

కొన్ని నెలల క్రితం జరిగిన బైక్ ప్రమాదంలో సదరు ఉద్యోగి ఒక కన్ను కోల్పోయాడు. ప్రస్తుతం ఒక కాలు లేకుండా కృత్రిమ కాలుతో నడుస్తూ, ఒక



కన్నుతో మాత్రమే చూడగల స్థితిలో ఉన్నాడు. ఈ పరిస్థితుల్లో సబ్‌స్టేషన్లో విధులు నిర్వహించడం గమనార్హం. అంతేగాకుండా ప్రభుత్వ ఉద్యోగిగా నెలకు జీతం తీసుకుంటూనే,పస్తాల గ్రామంలో వికలాంగుల పెన్షన్ రూ.4,000 కూడా పొందుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే కొంతమంది మంది ఫిర్యాదులు చేయడంతో పెన్షన్ తొలగించారు.

**భద్రతకు బాధ్యత ఎవరిది?**

సబ్‌స్టేషన్ వంటి అత్యంత ప్రమాదకర విభాగంలో విధులు నిర్వహించే ఉద్యోగి ఆరోగ్యవంతంగా శారీరక ఫిట్‌నెస్ ఉండాలని నిబంధనలు ఉన్నాయి. అయితే కాలు, కన్నులేని ఉద్యోగి ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తే భద్రతకు బాధ్యత ఎవరిది అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరపాలని స్థానికుల డిమాండ్ చేస్తున్నారు.

# అసంక్రమిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్** తెలంగాణ టి.యన్.జి.ఒ. భవనంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సమక్షంలో సోమవారంప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల,యం.ఎల్.హెచ్.పి.లకు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రధానంగా ఆధార్ ఆధారిత అటెండెన్స్ పై తీవ్రంగా ఎక్కించారు. అసంక్రమిత వ్యాధులలో మంచిగా పని చేసిన పది పీ.హెచ్.సి లను అభినందించారు.వెనుకబడిన పి.హెచ్.సిలకు హెచ్చరిక చేశారు. క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా కొత్త వ్యాధిగ్రస్తులను గుర్తించడంలో వెనుకబడి ఉన్నామని, అదేవిధంగా గుర్తించిన వ్యాధిగ్రస్తులకు సత్వర చర్యలు చేపట్టాలన్నారు.హెపటైటిస్ వ్యాధికి సంబంధించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేసే సిబ్బందికి,ఆశా కార్యకర్తలకు కూడా పరీక్షలు నిర్వహించి వ్యాక్సినేషన్ తీసుకోవాలని సూచించారు.ప్రతి గర్భవతులకు పరీక్షలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా హెపటైటిస్ వ్యాక్సిన్ చేయాలని కోరారు.టీ.బి. నివారణలో భాగంగా పోలీసు సిబ్బందికి ఎక్స్ రే లు చేయించాలని చెప్పారు.సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపించకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని,ప్రతి వైద్యుడు కచ్చితంగా సరాసరి 60 మందికి ఆరోగ్య సేవలు చేయాలని తెలిపారు. వైద్యాధికారులు కచ్చితంగా సమయానికి వెళ్లి ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు.ప్రతి గర్భవతిని త్వరతగతిలో గుర్తించి వారికి అన్ని రకాల ఆరోగ్య సేవలు,ఆరోగ్య సలహాలు సూచనలు చేయాలని పేర్కొన్నారు.గర్భవతులను గుర్తించడంలోనూ,గుర్తించిన



తర్వాత సేవలు చేయడంలో వెనుకబడిన పి.హెచ్.సి.లకు మెమోలు జారీ చేశారు.బాలింతలకు,చిన్న పిల్లలకు ఆరోగ్య సేవలు చేస్తూ వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలని తెలిపారు.దీనితో పాటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు పెంచాలని తెలియజేశారు.ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా,వారికి నిబంధన ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ. డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి,డా. కళ్యాణ్ చక్రవర్తి,ప్రోగ్రాం అధికారులు డా.కృష్ణకుమారి, డా.అరుంధతి,డాక్టర్ పద్మ , డా.తిరుపతిరావు,డెమోడాక్టర్లు, యం.ఎల్.హెచ్.పి.లు పాల్గొన్నారు.

## యాదాద్రి ఆలయం హుండీ లెక్కింపు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట నందు సోమవారం హుండీ లెక్కింపు నిర్వహించబడినది. 63 రోజుల హుండీ లెక్కింపు నిర్వహించడి రూ.4,80,77,919/- ఆదాయంమిశ్రమ బంగారం 177 గ్రాములు, మిశ్రమ వెండి 9 కిలోలు 700 గ్రాములు కానుకలు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## మహిళలకు చీరల పంపిణీ



గుండాల, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి ఎండి మున్వర్ చేతుల మీదుగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెల్ల రేషన్‌కార్డు కలిగి ఉన్న 18 సంవత్సరాలు ఉన్న ప్రతి మహిళకు చీరలు అందిస్తామని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ చీరలు మహిళా సంఘాల పర్యవేక్షణలో ఈ చీరల పంపిణీ చేస్తున్నామని అన్నారు.

## ఉచిత హెల్త్ క్యాంప్




**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నెమలి కాలువ గొల్లపల్లి గ్రామాల్లోని పాఠశాలలలో సోమవారం దివిస్ లేబోలేటరీ వారిచే హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు డాక్టర్ జయంత్ కుమార్ డాక్టర్ శివ ఆధ్వర్యంలో వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జయంతి కుమార్ డాక్టర్ శివ మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దివిస్ ప్రతినిధులు సాయి కృష్ణ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు నరసయ్య పావని జ్యోతి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న మంత్రి



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సినిమాటోగ్రఫీ, రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు మంత్రికి పూర్వకుంభ స్వాగతం పలికారు. స్వామి వారి ప్రసాదం అందించారు. ఆలయ ముఖమండపంలో వేద పండితులు, అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో జిల్లాల కలెక్టర్ హనుమంతరావు, ఈవో వెంకట్రావు,బండ్రు శోభారాణి, సంజీవరెడ్డి ఉన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

## కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ కుమార్ రెడ్డి



కోదాడ, మేజర్ న్యూస్ః కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం నియోజకవర్గంలోసుడిగాలిపర్యటన చేశారు. ముందుగా మునగాలలో ఊర చెరువులో చేప పిల్లల ను చెరువులో వదిలారు. ఇందిరా మహిళా శక్తి చీరల ను మహిళలకు పంపిణీ చేశారు. కోదాడ పట్టణం, సాలార్జంగ్ పేట లో డిఎ ఎఫ్టి నిధులు 2 కోట్లతో ముస్లీం సజ్దా ప్లాట్ ఫామ్ లెవలింగ్, ప్రహరీ గోడ నిర్మాణం పనుల ను, అదేవిధంగా లక్ష్మం పురంలో 3 కోట్లతో ముస్లిం కమ్యూనిటీ హాల్ కు ప్రహరీ గోడకు పనులు ప్రారంభించారు. అనంతరం కోదాడ క్యాంప్ కార్యాలయంలో వికలాంగులకు ఉచిత బాటరీ 3 చక్రాల వాహనాలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. కోదాడ మండలం, కూచిపూడిలో 2.59కోట్లతో 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన కు శంకుస్థాపన చేశారు. గుడిబండ లో గుడ పిఎసిఎస్ నిధులు 38.50 లక్షల తో నిర్మించిన నూతన గోడౌన్‌ను ప్రారంభించారు. కాగా చిలుకూరు మండలం, కొండాపురం లో టీజీఎస్పీడీసీఎల్ నిధులు రూ. 2.58 కోట్లతో 33/11 కె.వి విద్యుత్ సబ్-స్టేషన్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్నివర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతున్నట్టు తెలిపారు. ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తోందని, ఇప్పటికే పట్టణంలో సుమారు పది కోట్ల రూపాయల విలువైన భూమిని కేటాయించి, ముస్లింలందరికీ ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ముస్లిం మైనార్టీలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ కార్పొరేషన్ వైస్ చైర్మన్ జబ్బర్, స్థానిక మాజీ కౌన్సిలర్ మదర్, మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ అహ్మద్ మౌలానా, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, కేఎల్ఎన్ ప్రసాద్, మునావర్, ఫయాజ్, షఫీ, షాబుద్దీన్, బాగ్దాద్, భాజాన్, శమీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తాసిల్దార్ వాజిద్, సత్యనారాయణ, సైదిబాబు, అలీ భాయ్, నజీర్, బాబా, రహీం ఖలీల్ తదితర ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు స్థానికులతో కమిటీ



**తిరుమలగిరి, మేజర్ న్యూస్ :** సూర్యాపేట జనగాం జాతీయ రహదారిపై వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని సూర్యాపేట జిల్లా ఎస్పీ కే నరసింహ సోమవారం సాయంత్రం నాగారం, తిరుమలగిరి మండలాల్లో రోడ్డు ప్రమాద స్థలాలను పరిశీలించారు. అదేవిధంగా జాతీయ రహదారి వెంబడి ప్రమాదకటికలను గుర్తించి నివారణకు త్వరలో ఏర్పాట్లు చేపడతామని రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు పాటించి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు స్థానిక వ్యాపారులతో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఆయనతోపాటు రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ సభ్యులు సంకేపల్లి సుధీర్ రెడ్డి ఉన్నారు. అవసరం ఉన్నచోట రోడ్డు డివైడర్ల మధ్య యూటర్న్ పాయిం ట్లను గుర్తించిప్రజలకు సౌకర్యవంతంగాఏర్పాటులో కల్పిస్తామనిఎస్పీ తెలిపారు. డిఎస్పీ ప్రసన్నకుమార్, కొండల్‌రెడ్డి, అశోక్ రెడ్డి, స్థానిక పోలీసులు ఉన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో చెరువుగట్టు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెరువుగట్టు దేవస్థానం మాజీఛైర్మన్ రేగట్టే రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, పిఏసియస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వారాల రమేష్, మండల కాంగ్రెస్‌నాయకులు రేగట్టేనర్సింహ రెడ్డి, చీర లింగయ్య, మాజీ వార్డు సభ్యులు, కూకుట్ల ధనమ్మ చంద్రయ్య, కూకుట్ల అనురాధ గణేష్, గంట శేఖర్, కొండేటి వేణు, దేవి రెడ్డి, మధగోని శంకర్, దొడ్డి కుమార్, కూకుట్ల శ్రీకాంత్, కొమ్ము మహేష్ మరియు గ్రామ సెక్రటరీ నన్నూరి రవీందర్ రెడ్డి, సంఘ బంధం ఆఫీసర్స్, సంఘ బంధం లీడర్స్‌మహిళలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం



**మునుగోడు, మేజర్ న్యూస్:** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద కుటుంబాలకు వరం అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం సిపిఐ కార్యాలయంలో నారాయణపురం, మునుగోడు చింతపల్లి, కట్టంగూర్ మండలాలకు మంజూరైన ఎనిమిది మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురుమూర్తి శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురీజ రామచంద్రం, బోలుగూరి నరసింహ, తీర్పారి వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి.లాలు , సురిగి చలపతి, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, మండల సహాయ కార్యదర్శి మందుల పాండు, ఈదులకంటి కైలాస్, దుబ్బ వెంకన్న, వనం వెంకన్న, చిర్రగొని శంకర్, కట్కూరి లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రం, ఐకెపి సెంటర్‌ల పరిశీలన..

**నూతనకల్, మేజర్ న్యూస్ః**మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రమును తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత, ఎస్ హెచ్ ఓ లతో సోమవారం పరిశీలించారు. అనంతరం పెదనెమిల లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి కొనుగోలు వేగవంతం చేయాలని, పారదర్శకంగా కొనుగోలు చేసి ట్యాబ్ లో నమోదు ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు, కొనుగోల కేంద్రాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## రామడుగులో మహిళలకు చీరల పంపిణీ



**హాలియా, మేజర్ న్యూస్ః**నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండల పరిధిలోని రామడుగు గ్రామంలోమహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిమ్మలలక్ష్మారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు మందడి సుధాకర్ రెడ్డి , మహిళలు, పాల్గొన్నారు.

## మహిళా అభ్యున్నతికి ప్రభుత్వం కృషి..



**నూతనకల్, మేజర్ న్యూస్ః**మహిళా అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధసుధాకర్ రెడ్డి లు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాలలో బలోపేతం చేయాలనే సంకల్పంతో వారికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత నిస్తుందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం మహిళలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శశికళ, పంచాయతీ కార్యదర్శులు సత్యవతి, శర్మ, ఏపిఎం వెంకట్ రెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, వివోఏలు కందుకూరి భాగ్యలక్ష్మి, కాసర్ల అనిల్, ఇరుగు శ్రీలత, కళ్లెం సునీత, లింగాల సత్తయ్య, చలిగంటి పద్మ, సంఘబంధం అధ్యక్షురాలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** కుక్కను బైక్ ఢీకొని యువకుడు మృతి చెందగా మరో యువకుడి కి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణ కేంద్రానికి చెందిన పొట్టబతిని సాయికుమార్ (25)తన స్నేహితుడు బద్రీనాథ్‌తో కలిసి అయ్యప్పస్వామి దేవాలయం నుంచి పోచంపల్లి వైపు బైక్ పై వస్తుండగా మార్గమధ్యలో ఇండియన్ పెట్రోల్ బంక్ సమీ పంలో కుక్క అడ్డురావడంతో ఢీకొట్టాడు. దీంతో బైక్ పై నుంచి కింద పడి రోడ్డుపై జారుకుంటూ వెళ్లి పక్కనే ఉన్న బండ రాయి మీద పడడంతో తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. మరో యువకుడికి స్వల్ప గాయాలయ్యాయి. స్థాని కులు హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి అంబులె న్స్ లో తరలించగా సాయికుమార్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకున్న ట్లు ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు.

## మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యం



మునగాల, మేజర్ న్యూస్: మహిళల సాధికారత లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం మునగాల మండల కేంద్రంలో మహిళలకు చీరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబం బాగుపడుతుందని, తమ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తోందని తెలిపారు. మండల వ్యాప్తంగా 163 పొదుపు సంఘాల గ్రూపులు ఉన్నాయని సంఘంలోని సభ్యులందరికీ చీరలు పంపిణీ జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, జెడ్పి డిప్యూటీ సీఈవో శిరీష, తాసిల్దార్ సరిత, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, నల్లపాటి శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, కాసర్ల కోటయ్య, జానకి రెడ్డి, చింతకాయల ఉపేందర్, బంగారపు సత్యనారాయణ, బచ్చు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దీక్షతో మనిషిలో గొప్ప పరివర్తన

## 41రోజుల మండల కఠిన దీక్షలో సాక్షాత్తు అయ్యప్పను మీలో చూస్తాం మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గుట్ట నివాసంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతకు ముందు యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని జిల్లా కలెక్టర్ హనుమంత రావు తో పలువురు నాయకులతో కల్సి దర్శించుకున్నారు. మంత్రికి వేద పండితులు ఆశీర్వాదం,తీర్థ ప్రసాదాలు, ఆలయ ఈవో వెంకటరావు మంత్రికి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. నాకు అయ్యప్ప స్వామి అంటే అత్యంత ఇష్టం. ఇంత మంది అయ్యప్ప భక్తులను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉన్నది. మంచి ఆధ్యాత్మిక భావన కలుగుతుంది. అయ్యప్ప దీక్ష మనిషిలో గొప్ప పరివర్తన తీసుకు వస్తుంది.ఈర్ష్యా, ద్వేషాలు,దురలవాట్లు తగ్గి సమాజం పట్ల కరుణ గుణం కలుగుతుంది.భగవంతుడు కూడా చెప్పేది సాటి మనిషిని ప్రేమించమనే కదా.41రోజుల మండల కఠిన దీక్షలో సాక్షాత్తు అయ్యప్పను మీలో చూస్తాం.చన్నీటి స్నానం,ఒక్క పూట భోజనం,కటిక నేల మీద నిద్ర అయ్యప్ప దీక్షలో కఠిన నియమాలు. వాటిని పాటిస్తూ మండల కాలంలో గొప్ప మార్పు దీక్ష పరుల్లో కల్గుతుంది. అయ్యప్ప స్వామి దయతో రైతులు పాడి, పంటలతో,ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్న. ఇంత మంచి ఆధ్యాత్మిక వాతావరణంలో పడి పూజ కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి అభినందనలు." అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మార్కెట్ కమిటీ చైర్మన్, డిసిసి ప్రెసిడెంట్లు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలు రాజకీయ శక్తిగా ఎదగాలి



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** బీసీ వర్గానికీ చెందిన పద్మశాలి ముద్దుబిడ్డ పున్న కైలాష్ నేత నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసిసి అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ పద్మశాలి సమాజాన్ని గుర్తించి పదవిని ఇచ్చినందుకు బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన చెరుపల్లి రఘుపతి నేత రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలీలు రాజకీయ శక్తిగా ఎదిగి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా రాజకీయంగా అనేక పదవులను సాధించి పద్మశాలి సమాజాన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు.

## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మర్రిగూడ గ్రామపంచాయతీ వద్ద మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పకడ్బందీగా అమలు చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పొనుగోటి శేఖర్, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ యూసఫ్, పగడాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**నడిగూడెం, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఇందిరా మహిళా శక్తి చీరలను మహిళలకు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో 662 సంఘాలకు మంజూరైన 7044 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారుఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్,ఏపిఎం దుర్గాప్రసాద్,జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు సరిత, పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, సిసి శ్రీనివాసరావు, మహిళా సంఘం ప్రతినిధులు జ్యోతి,ఉమా, లావణ్య, రేషన్ డీలర్లు మాధవి, కల్పన, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దున్న శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బోల్ల నర్సిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్లంచర్ల సత్యనారాయణ,దున్నా లింగయ్య,గుండు విజయ రామారావు,వల్లెపు శ్రీనివాస్,దున్నా రాజు,కాసాని శివకృష్ణ ,శ్రీరాముల శ్రీను, జలాలుద్దీన్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్, నాయకులు ఎండి రఫీ తంగళ్ళ లింగయ్య, అంగన్ వాడి టీచర్లు,ఆశాలు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి



**మునగాల,మేజర్ న్యూస్:** మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు, సోమవారం మండల కేంద్రంలోని చెరువులో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేసిన1,30,000 చాప పిల్లలను చెరువులో వదిలి మాట్లాడారు మత్స్యకారులు చేప పిల్లల పెంపకం వలన అధిక లాభాలు సాధించి ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా బలపడాలని ఆకాంక్షిందచారు, అనంతరం చెరువు గట్టు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, జెడ్పి డిప్యూటీ సీఈవో శిరీష, తాసిల్దార్ సరిత, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్,నల్లపాటి శ్రీనివాస్, జైపాల్ రెడ్డి,కాసర్ల కోటయ్య,జానకి రెడ్డి, చింతకాయల ఉపేందర్, బంగారపు సత్యనారాయణ, మత్స్యకారుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల సతీష్ చారి సోదరుని కుమార్తె వివాహం పిఐ గార్డెన్ చీర్యాల గ్రామంలో ఆదివారం జరిగింది. వివాహ మహోత్సవానికి మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మరియు మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , డిసిసి ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పెద్ద కాపర్తిలో ఇందిరమ్మ చీరల పంపిణీ



**చిట్యాల,మేజర్ న్యూస్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సమైక్య మహిళా అధ్యక్షురాలు ఆవుల మాధవి , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు,ఉచితబస్సు, 500 రూపాయలకు గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఇందిరమ్మ చీరలు వంటి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని, మహిళలను లక్షాధికారులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కంచర్ల గౌతంరెడ్డి, ఎదుల లక్ష్మి ,ఏర్పుల శ్రీలత ,నీలకంఠ లింగస్వామి ,ఏర్పుల నరసింహ ,తెలుపునూరు సైదులు ,సాగర్ల నాగరాజు ,ఏర్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ



**తుంగతుర్తి మేజర్ న్యూస్:** తుంగతుర్తి మహిళ సంఘాల సభ్యులకు ఇందిరా మహిళా శక్తి లో భాగంగా వివో 1 ,వివో 2 ,వివో3 గ్రామ సంఘాలకు ఇందిరా మహిళా శక్తి చీరలను తహసిల్దార్ దయానందం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలను కోటీశ్వరులను చేయాలని దృక్పథంలో వడ్డీ లేని రుణాలు ఇస్తూ మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని, సంఘాలను అభివృద్ధి పరచుకుంటూ ఆర్థికంగా కుటుంబానికి సహాయపడుతూ అభివృద్ధి చెందాలన్నారు. అందులో భాగంగానే తుంగతుర్తి మండలం లోని వివో 1 వివో 2 వివో3 గ్రామ సంఘం లోని సంఘాల సభ్యులకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా చీరలు పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో ఎస్ అశోక్ కుమార్ ఏపిఎం ,సీసీలు ,వివో ఏలు, వివోఓబి లు , మహిళా సంఘాల లీడర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు కొండరాజు పాల్గొనడం జరిగింది.

## గ్రామ కంఠం భూమి కబ్జాపై కలెక్టర్ కు ఫిర్యాదు

**గుండాల, మేజర్ న్యూస్:** మండలంలోని అంబాల గ్రామంలో గ్రామ కంఠం భూమిని ఓ వ్యక్తి కబ్జా చేసి ఇల్లు కట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అంబాల కరుణాకర్ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డేలో ఫిర్యాదు చేశారు... అంబాల గ్రామానికి చెందిన కట్కూరి భాష అనే వ్యక్తి గ్రామకంఠం భూమిని అక్రమంగా కబ్జాచేసి ముగ్గుపోసి ఇల్లు కట్టేందుకు సిద్ధంచేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు... పంచాయతీ రాజ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఫిర్యాదులో రాశాడు. సత్వర చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు డీఎల్పీవో శ్రీకాంత్ రెడ్డిని ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

# మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:**మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు .సోమవారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేశారు. అదేవిధంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంలో వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, మహిళల పేర్ల మీదనే ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు,ఉచిత బస్ ప్రయాణం, అందిస్తున్నామని పేర్కొన్నారు.మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ నాగిరెడ్డి ,భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసరెడ్డి ,ఎంపీడీవో భాస్కర్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ ,జిల్లా నాయకులు తడక వెంకటేశం, సామ మధుసూదన్ రెడ్డి డిసిసి ఉపాధ్యక్షుడు రాఘవరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్ది అంజిరెడ్డి ,కుక్క దానయ్య , సుర్వి వెంకటేశం, నాయకులు కాసుల అంజయ్య, పకీరు మల్లారెడ్డి, పకీరు నర్సిరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు పకీరు యాదిరెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, కొట్టం కరుణాకర్ రెడ్డి, ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, మన్నె వెంకట్ రెడ్డి, ఏపీఎం తౌరియా నాయక్, సీసీలు కొండమడుగు మల్లేశం ,వసంత,గడిసె భూషణ్ గౌడ్, జక్కిలి శంకర్ యాదవ్, దాసరి నరసింహ, బాలం మల్లేశం,సంఘబంధం సభ్యులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులకు గోల్డ్ మెడల్స్



**కోదాడ,మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో కోదాడకు చెందిన ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు ప్రథమ స్థానంలో నిలిచి సత్తా చాటారు. మూడు రోజులపాటు వరంగల్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సూర్యాపేట జిల్లా నుంచి ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు గర్ల్స్ యూత్, జూనియర్, సీనియర్ విభాగంలో 10 మంది పోటీల్లో పాల్గొనగా అందులో 63 కేజీల విభాగంలో పవిత్ర గోల్డ్ మెడల్, 69 కేజీల విభాగంలో వి. గౌరీ గోల్డ్ మెడల్ తో పాటు మిగతావారు ఓవరాల్ గా 18 మంది గోల్డ్, సిల్వర్,కాంస్య పథకాలను సాధించారు. పథకాలు సాధించిన క్రీడాకారులను స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు అసోసియేషన్ నాయకులు అభినందించి ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన కోచ్ పాలడుగు ఖ్యాతి, మనోజ్ కుమార్, ప్రఫుల్ కుమార్ లను అభినందించారు. అదేవిధంగా ఈనెల 24 నుంచి 30 వరకు రాజస్థాన్ లోని బికానిర్ లో జరిగే ఖేలో ఇండియా యూనివర్సిటీ 2025 క్రీడలకు అదేవిధంగా డిసెంబర్ 1 నుంచి 5 వరకు కేరళ త్రిశూల్ లో జరిగే అశ్విత ఖేలో ఇండియా సౌత్ జోన్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుంచి టెక్నికల్ అఫీషియల్ గా కోచ్ పాలడుగు ఖ్యాతి నియామకం అయ్యారు.

## మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**బీబీనగర్,మేజర్,న్యూస్:** రాష్ట్రంలోని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తూ మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళ శక్తి పథకంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని ఫేమస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై చీరలను మహిళలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వారి ఆర్థికంగా బలోపేతం చేయడానికి మహిళా శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారని అన్నారు. ఈ పథకం ద్వారా మహిళలకు నాణ్యమైన చీరలు అందించడమే కాకుండా వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు పెద్దపీట వేసి ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి,డిఆర్డిఓ నాగిరెడ్డి,ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పోటోల్ల శ్యామ్ గౌడ్,పి ఎ సి ఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్,మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి,నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్,గడ్డం బాల్ రెడ్డి,సంధిగారి బసవయ్య,పంజాల వెంకటేష్ గౌడ్,గూడూరు నిఖిల్ రెడ్డి,బద్దం వాసుదేవరెడ్డి,ఉప్పలాంచి శ్రీకాంత్,సోమశివ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు,మహిళలు,పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు . సోమవారం గోడకొండ్ల గ్రామంలో ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏపిఎం. నరసింహ , సీసీ ,రాజశేఖర్, నరసింహ గౌడ్, వివో ఏలు శంకరమ్మ, హేమలత, మీనమ్మ, విజయరాణి, మమత తదితరులు పాల్గొన్నారు.

## స్పటిక లింగానికి ప్రత్యేక పూజలు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదాద్రి కొండ పై అనుబంధ దేవాలయం శివాలయంలో పర్వత వర్ధిని శ్రీ రామలింగేశ్వరుడుకి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హోమం ప్రత్యేక పూజలు చేశారు, పార్వతీ దేవికి శివాలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలోని అర్చకులు కుంకుమార్చన జరిపారు. ఉదయం, శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో, బిల్వ పత్రాలతో ,ప్రత్యేకంగా అల%శీ%కరించి, స్వామి వారిని ఆరాధించారు. వేద మంత్రోచ్చారణ చేతప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు.

## నూతన డిఎస్పి ని కలిసిన ఎస్సై



**చింతపల్లి, మేజర్ న్యూస్:** దేవరకొండ నూతన డిఎస్పీగా ఎం.వి .శ్రీనివాసరావు వచ్చిన సందర్భంగా చింతపల్లి ఎస్సై ముత్యాల .రామ్మూర్తి మర్యాద పూర్వకంగా కలిసినట్లు ఆయన తెలిపారు.

## అఖిలపక్ష నాయకుల నిరసన



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**భూదాన్ పోచంపల్లి పట్టణంలో ప్రధాన రహదారిలో ఉన్న వైన్స్ లను ఊరి చివరన ఏర్పాటు చేయాలని ఈనెల 25న నిర్వహించే ధర్నా బ్యానర్ ను అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేయగా బ్యానర్ ను గుర్తు తెలియని వ్యక్తులు చించి వేయడంతో సోమవారము అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో నేతాజీ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు.మండల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అక్కడికి చేరుకుని అఖిలపక్ష నాయకులకు ఊరికి చివర వైన్స్ లను తరలిస్తారని హామీ ఇచ్చి ఎక్సైజ్ ఎస్పికి ఫోన్ చేసి చెప్పారు. దీంతో 25న జరగబోయే ధర్నా తాత్కాలికంగా వాయిదా వేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోసార బాలయ్య గౌడ్, శెట్టి శ్రీనివాస్ ముదిరాజ్ ,గునిగంటి మల్లేష్ గౌడ్ , నోముల గణేష్, అంజయ్య,వేముల సుమన్ గౌడ్ ,విజయ్,సహదేవ్ ,శ్రీనివాస్, పాల్గొన్నారు.

## చామ్లెడ్ గ్రామంలో కుక్కల బెడద



**గుర్రంపోడ్ మేజర్ న్యూస్:**గుర్రంపోడ్ మండలం చామ్లెడ్ గ్రామంలో కుక్కల బెడద రోజురోజుకు పెరిగిపోతూ ప్రజలనుతీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. రాత్రి వేళల్లో గుంపులుగా తిరిగే కుక్కలు గ్రామ వీధుల్లో భయాందోళన సృష్టిస్తున్నాయి. చిన్నపిల్లలు, వృద్ధులుబయటకు వెళ్లడానికిభయపడుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, ఉదయం పాఠశాలలకు వెళ్ళే సమయంలో రోడ్లపై కుక్కల గుంపును చూసి పాఠశాలకు వెళ్లడానికి చాలా భయపడుతున్నారు సాయంత్రం ఇంటికి వెళ్లేటప్పుడు ఇద్దరు ముగ్గురు పిల్లలు కలిసి భయపడుతూ ఇంటికి వెళ్తున్నారు .రాత్రివేళల్లో రోడ్లపై అకస్మాత్తుగా కుక్కలు దూసుకొచ్చి వాహనాలను అడ్డుకోవడం, వెంబడించడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. గ్రామ ప్రజలు అధికారులుస్పందించి కుక్కలను పట్టించే చర్యలు తీసుకోవాలని, ప్రజల వాహనదారుల భద్రతకూ రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

## సామూహిక వందేమాతరం గేయాలాపన



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భారత జాతీయ గేయం వందేమాతరం గేయం వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో సోమవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ కు చెందిన విద్యార్థులు సహా 100 మంది పట్టణంలోని నేతాజీ చౌరస్తా వద్ద జాతీయ గేయాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ మాట్లాడుతూ వందేమాతరం గేయం కోట్లాది మంది భారతీయుల్లో స్ఫూర్తిని నింపుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నరోత్తం రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు, మేకల రవీందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు డబ్బికార్ సాహెష్, రాష్ట్ర నాయకులు యెన్నం శివ, సురకంటి రంగారెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లెకాడి బసవయ్య, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు చెరుకు వెంకటేష్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి, జిల్లా చేనేత సెల్ నెంబర్ గంజి బసవలింగం, కొంతం శంకర్, మండల వైస్ ప్రెసిడెంట్ మల్లేష్ ,టౌన్ మాజీ మండల అధ్యక్షులు తండ రమేష్, టౌన్ ఉపాధ్యక్షులు ఏలే శ్రీనివాస్, పోచంపల్లి సరస్వతీ స్కూల్ ప్రిన్సిపల్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** ప్రజావాణి పిర్యాదులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు.జిల్లా, డివిజన్, మండల కార్యాలయాల్లో చాలా రోజులుగా ప్రజావాణి పిర్యాదులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించుటకు సమయం కేటాయించాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. వారం రోజుల్లో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి ప్రజావాణి పిర్యాదు స్టేటస్ పై సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.

**కార్మికుల భీమా పెంపు పోస్టర్ ఆవిష్కరణ..**

భవన, ఇతర నిర్మాణ రంగాలకు చెందిన( అవ్యవస్థికృత రంగం )కార్మికులు సంక్షేమం కొరకు ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే ప్రభుత్వం లేబర్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశం పెట్టిందని అట్టి పథకాన్ని జిల్లాలోని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు.భవన నిర్మాణ కార్మికులు చాలా ఎత్తు లో పనిచేస్తారని ప్రమాదవశాత్తు అనుకోని సంఘటన జరిగి మరణిస్తే 10 లక్షలు, శాశ్వత అంగ వైకల్యం 6 లక్షలు, పాక్షిక అంగ వైకల్యం 4 లక్షలు, సహజ మరణానికి 2 లక్షల రూపాయలు ప్రభుత్వం కార్మిక భీమా పథకం ద్వారా ఆర్థిక సహాయం చేస్తున్నందున అవ్యవస్థికృత రంగానికి చెందిన కార్మికులు అందరు లేబర్ ఇన్సూరెన్స్ లో రిజిస్ట్రీ చేసుకొనేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే జిల్లాలో 1,35,885 మంది కార్మిక భీమా లో రిజిస్ట్రీ అయి ఉన్నారని తెలిపారు.తదుపరి కార్మిక భీమా పెంపు పోస్టర్ ను



అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. కాగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 25 దరఖాస్తులు,ఎంపిడిఓ లకు 11, డిడబ్ల్యూఓ కు 4,ఆర్డీఓ లకు 3 మిగిలిన 23 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని,మొత్తం 66 దరఖాస్తు లు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అదనపు కలెక్టర్ ఈ సందర్బంగా తెలిపారు.ప్రజావాణి కార్యక్రమానికి ఆర్డీఓ వేణు మాదవ్, డిఆర్డిఓ వివి అప్పారావు,హౌజింగ్ పిడి సిధార్థ, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణ,డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి,డి డబ్ల్యూ ఓ నరసింహారావు,వెల్ఫేర్ అధికారులు శంకర్, దయానంద రాణి,నరసింహారావు, శ్రీనివాస్ నాయక్,డి ఈ ఓ ఆశోక్,డి ఐ ఈ ఓ బాను నాయక్,డి ఎం హెచ్ ఓ వెంకట రమణ,అధికారులు, సిబ్బంది,హాజరయ్యారు.

## అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణపనులకు శంకుస్థాపన



**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల ,వెంబావి గ్రామాల సరిహద్దు ప్రాంతం లో నిర్మిస్తున్న శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమానికి సోమవారం తెలంగాణ రాష్ట్ర డైయిరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి విచ్చేసి దేవాలయ నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమమం లో మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి ,సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, మాజీ ఉప సర్పంచ్ ఉయ్యాల లింగయ్య, సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్ ,జనపాల శ్రీను ,పాకాల దినేష్, కురుపటి లింగయ్య ,ఉయ్యాల లింగయ్య ,మేడబోయున శ్రీను, అనంతుల శంకర్,వసుకుల స్వామి, జనపాల జానయ్య పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కృషితో తీరనున్న ట్రాఫిక్ సమస్య



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** హుజూర్ నగర్ పట్టణంలో వాహనాల రద్దీ,ట్రాఫిక్ సమస్య దృష్టిలో ఉంచుకొని గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి 2013లో అప్పుడు రూ 25 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు పనులకు కు బడ్జెట్ మంజూరు చేసినారు .అప్పట్లోనే 60 శాతం రోడ్డు పూర్తయిన 2014 అధికారంలోకి వచ్చిన బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో పనులు జరగకుండా నిర్లక్ష్యం చేసినారు.2023లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రింగ్ రోడ్డు పనులపై మంత్రి ఉత్తమ్ సమీక్ష చేసి మరల రూ 5 కోట్లు నిధులు వెంటనే మంజూరు చేసి రింగ్ రోడ్డు పనులను చేపట్టారని, పనులు 95 శాతం పూర్తి అయ్యాయని,కేవలం జంక్షన్ రోడ్లు పనులు మిగిలి ఉన్నాయని అవి కూడా త్వరలోనే పనులు జరుగుతాయని పూర్తి అవ్వగానే హుజూర్ నగర్ నియోజకవర్గ చుట్టుపక్కల ఉన్న వివిధ ఫ్యాక్టరీల భారీ వాహనాలు కోదాడ, మిర్యాలగూడ నుంచి వచ్చే వాహనాలు ఈ ఔటర్ రింగు రోడ్డు ద్వారానే వెళ్తాయనిప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం,ట్రాఫిక్ సమస్య పరిష్కారం, దశాబ్దాల కోరిక త్వరలోనే నెరవేరబోతుందని టిపిసిసి రాష్ట్ర మాజీ జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా అన్నారు. సోమవారం నిర్మాణపనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చావా కిరణ్మయి,జక్కుల మల్లయ్య,ఎంఏ అబ్దుల్ మజీద్, జక్కుల శంబయ్య,గంజి శివ,బొడ్డు గోవిందరావు,ఎస్.కె మన్సూర్ అలీ,పోతుల జ్ఞానయ్య,చావా సహదేవరావు,కోల మట్టయ్య, ముషంసత్యనారాయణ,బెల్లంకొండ వెంకట్ నారాయణ,పి.రామ్మూర్తి రాయల వెంకటేశ్వర్లు,రెడ్డి,జాల గురవయ్య,తదితరులు పాల్గొన్నారు.

## గండూరి ప్రీతమ్ జోనా ఫౌండేషన్ సేవలు అభినందనీయం..



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** గండూరి ప్రీతమ్ జోనా ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని జూనియర్ కాలేజ్ నందు ప్రీతం జోనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్న వందమంది నిరుపేద విద్యార్థులకు ఏకరూప దుస్తులను, ఎగ్జామ్ ప్యాడ్ లను జగదీష్ రెడ్డి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ కాలేజీలో విద్యార్థులే మానసికంగా ధైర్యంగా ఉంటారని ప్రైవేటు కాలేజీలో ర్యాంకులు తప్ప వారికి సామాజిక చైతన్యం ఉండదని ఆయన అన్నారు.జూనియర్ కాలేజీ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపాల్ యాదయ్య మాట్లాడుతూ తాము కోరిన వెంటనే తమ కాలేజ్ లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు గండూరి ప్రీతమ్ జోనా ఫౌండేషన్ ద్వారా గండూరి ప్రకాష్ తన స్వంత ఖర్చుతో యూనిఫామ్ క్లాత్ కొని, కుట్టించి ఇవ్వడం పట్ల ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ కౌన్సిలర్ తహేర్ పాషా,వల్దాస్ జానీ, చక్రహరి నాగరాజు, మోత్కూరి సందీప్, రాచకొండ కృష్ణ, రాంమ్మూర్తి గౌడ్, కళాశాల డి ఐ ఈ ఓ బాను నాయక్, అధ్యాపకులు వాసు, ప్రసాద్, బషీరున్నిషా, సైదులు, గురువయ్య,నవీన్, చీకూరి కృష్ణ పాల్గొన్నారు.

## జిల్లా జట్టుకుఎంపికైన మల్లెపంగు మేఘన

**చిలుకూరు, మేజర్ న్యూస్:** మండలానికి చెందిన మల్లెపంగు మేఘన ఎస్‌జి ఎఫ్ అండర్ -19 క్రికెట్ పోటీలకు, ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టుకి ఎంపిక అయింది. మేఘన నడిగూడెం కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుకుంటుంది. తనకు క్రికెట్ మీద మక్కువతో క్రికెట్లో రాణిస్తుంది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, తమ



కూతురు క్రీడల్లో రాణిస్తుండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ



**అడవిదేవులపల్లి, మేజర్ న్యూస్:** అడవిదేవులపల్లి మండలం లో ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా అడవిదేవులపల్లి ఎంపిడివో మోసిన్అలీ మహిళలకు చీరలను పంపిణి చేశారు. రేషన్ కార్డు లో పేరు ఉండి.. 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరను ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు తీసుకొని వచ్చి.. ప్రభుత్వం మహిళలకు అందించే చీరను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో డిఆర్‌డిఏ ఏపిఎం. రమణాకర్ , గ్రామ పంచాయితీ సెక్రటరీ దుర్గయ్య , మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అపర్ణ , వివోఏలు, ఏజీపీ శ్రీనివాస్ బండి నాగేశ్వరావు హనుమంతు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మూడు లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులు షేక్ మున్ని సైదులు .నాగ్‌రాజు. సత్యవతి. భాస్కరు సత్య విజయకు కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె చాంద్ మియా , గ్రామ శాఖ అధ్యక్షులు కీత సోమయ్య ,నర్సింగ్ వెంకటేశ్వర్లు, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**అనంతగిరి మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా 42మంది లబ్ధిదారులకు రూ.11 లక్షల 48 వేల చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీఎం సహాయ నిది పథకం పేదలకు వరం లాంటిదని అన్నారుపార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.

## పున్న కైలాష్ నేతకు శుభాకాంక్షలు



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని సింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగొండ జిల్లా నూతన డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేతను సోమవారం హైదరాబాద్‌లో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్‌కు అనుభవజ్ఞుడైన పున్న కైలాస్ నేత నియామకంతో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నేరటి సైదులు, గుర్రాల యల్లయ్య, నేరటి స్వామి, గురిజ ఉపేందర్, యంపల్ల శంకర్,బీసం గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రెండు మిల్లులున్నా.. కొనుగోలు ఒక్క మిల్లు లోనే..!

## కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలిచిపోవడంతో రైతన్నల అవస్థలు



**మునుగోడు, మేజర్ న్యూస్:**
ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకుందామని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే,రోజులు రోజులు పడిగాపులు ఉండాల్సి వస్తుందని మునుగోడు మండల రైతన్నలు వాపోతున్నారు.మండలంలో రెండు రైస్ మిల్లులు ఉన్నప్పటికీ, ప్రస్తుతం కొనుగోలు బాధ్యతలు నిర్వర్తిస్తున్నది మల్లికార్జున రైస్ మిల్లు ఒకటే.దీంతో మరో పెద్ద మిల్లులో ధాన్యం కొనుగోలు నిలిచిపోవడంతో రైతులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే మల్లికార్జున పారాబాల్డ్ మిల్లుకు కేటాయించిన టార్గెట్ పూర్తయ్యింది. అయినా సరే వడ్ల కొనుగోలును ఎక్కడ ఆపకుండా కొనసాగించడంతో ,మిల్ ప్రాంగణంలో స్థలాభావం తీవ్రంగా పెరిగిపోయిందనిమిల్లుయాజమాన్యం చెబుతున్నారు.మిల్లులో కనీసం బియ్యం రవాణా కూడా జరగకపోవడంతో మిల్లుల్లో బియ్యం నిల్వలు ఉండిపోయానని,ప్రభుత్వం వెంటనే బియ్యం రవాణా జరిపి, మిల్లు అనౌన్స్మెంట్ చేయాలని కోరుతున్నారు.కొనుగోలు కేంద్రాలకు లారీలు వెళ్లకపోవడంతో కొనుగోలు కేంద్రాలలో ధాన్యం స్తంభించి పోయిందని రైతన్నలు తీవ్రంగా ఆవేదనకు గురవుతున్నారు.మరో మిల్లులో ధాన్యంకొనుగోలు లేకపోవడంతో మండలంలో మరో పెద్ద మిల్లు ఉన్నన్నపటికీ ఎందుకు కొనుగోలు చేయడం లేదో అర్థం కావడం లేదని రైతన్నలు తెలుపుతున్నారుమొత్తం భారం ఒక్క మల్లికార్జున మిల్‌పైనే పడిందనీ రైతులు మండిపడుతున్నారు.దిగుమతి నెమ్మదిగా ఉండటంతో కొనుగోలు కేంద్రాలకు వచ్చే లారీలు నిలిచిపోయి, వడ్ల బస్తాలు కొనుగోలు కేంద్రాలలో రోజురోజుకూ పేరుకుపోతున్నాయనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అసలే రబీ సీజన్ ప్రారంభం అయి రైతన్నలు పొలం దున్నాకాలలో బిజిగా ఉన్నారు.వర్షాలు పడుతాయేమోనని, బస్తాలు తడిసి నష్టపోతాయేమోనని రైతులు నిరంతరం భయాందోళనలో బిక్కు బిక్కుమంటున్నారు .మండలంలో ఉన్న రెండు మిల్లులో ధాన్యం దిగుమతి ఐతే ఈ పరిస్థితి దాపురించేది కాదని రైతులు తెలుపుతున్నారు.ఇకనైనా జిల్లా,మండల స్థాయి అధికారులు చొరవ తీసుకొని వెంటనే పెద్ద మిల్లును తిరిగి అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.ధాన్యం దిగుమతి చేసుకుంటున్న మల్లికార్జున మిల్లులో బియ్యం రవాణాను వేగవంతం చేయాలనీ కోరుతూ,అదనపు నిల్వ సదుపాయాలు కల్పించాలను వేడుకుంటున్నారు.

## మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే లక్ష్యంతోనే ఇందిరమ్మ చీరల పంపిణీ



**అనంతగిరి మేజర్ న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే లక్ష్యంతో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి అన్నారు.మండల పరిధిలోని పాలవరం గ్రామం తోపాటు పలు గ్రామాల్లో మహిళలకు సోమవారం ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు.అర్హులైన వారందరికీ చీరలు పంపిణీ జరుగుతుందని ఆయన అన్నారు.మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదన్నారు.అందులో భాగంగా మహిళలకు ఉద్దేశించిన అనేక పథకాలను ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్నదని ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిందని తెలిపారు.గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు,సొంత ఇల్లు లేని మహిళలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నదని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుగా ఎంపికైన మహిళా గ్రూప్ సభ్యులకు ఆ గ్రూపుల ద్వారా రెండు లక్షల రూపాయల మేరకు రుణ సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు.

## మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి



చివ్వేంల, మేజర్ న్యూస్: కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్ సి సెల్ చైర్మన్ అమారారపు శ్రీనివాస్ అన్నారు.సోమవారం మండల పరిధిలో ని గుంజలూరు,తోపాటు చివ్వేంల, ఉండ్రుగొండ గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా అభివృద్ధిచేయాలన్న ఉద్దేశ్యంలో వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, మహిళల పేర్ల మీదనే ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్లలోపు ఉచిత బస్ ప్రయాణం, ఉచిత విద్యుత్ అందిస్తున్నాని స్పష్టంచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సుంకరి ఉపేందర్ వర్మ,గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రావణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ పెద్ది అంజయ్య గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు బొల్లికొండ సైదులు, ఐతరాజు రామ్మళ్ళు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్న మధుకర్ రెడ్డి, మాజీ నీటి సంఘం చైర్మన్ కొనకంచి వీరయ్య,మొలుగూరి పుల్లయ్య, మొలుగూరి వెంకన్న,జటంగి సైదులు ,పరాల ముత్తయ్య, నాగయ్య, ఎదపోలు వినోద్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంఘబంధం సభ్యులు మనెమ్మ, సంతోష,కవిత, విబికె మహేశ్వరి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 49వరోజు అన్నదానం



**అనంతగిరి, మేజర్ న్యూస్:**తెలంగాణ శబరిమలై గా పేరుగాంచిన అనంతగిరి అయ్యప్ప స్వామి సన్నిధిలో 58 రోజులు నిత్యన్నదానంలో భాగంగా శనివారం 49 రోజు అన్నదానం దాతలు ఎన్.బసవా రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన నిర్వహిం చారు. సుమారు 200 ందికి పైగా స్వాములు అన్నదా నాలు పాల్గొని బిక్ష స్వీకరించారు.కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొం డపల్లి వాసు గురుస్వామి ,సంగబోయిన అంతయ్య,కొండపల్లి కిషన్ రావు, ఐతబోయిన వెంకటేశ్వర్లు,జడవీరయ్య,పి.నరసింహారావు,మణిదీప్,పాలురి లింగయ్య పాల్గొన్నారు.

## రమావత్ కోంటికి నివాళులు



**చింతపల్లి, మేజర్ న్యూస్ః** దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ .రవీంద్ర కుమార్ నాయక్ నానమ్మ రమావత్. కోంటి మృతి చెందడంతో కోంటి పార్థివ దేహానికి పలువురు నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ .భిల్యా నాయక్ .ఈ కార్యక్రమంలో గోపాల్ గౌడ్, రాజు నాయక్, పులిరాజు గౌడ్,మోతిరాం నాయక్, జైపాల్ నాయక్,సక్రూ,గోపి, దేవరకొండ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం



**చిలుకూరు, మేజర్‌న్యూస్ః** మండలంలోని కాలువ ఒడ్డు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ఎండోమెంట్ ఈవో మృత్యుంజయ శర్మ, ఇన్స్పెక్టర్ సంతోష్, ఆధ్వర్యంలో దేవాలయ చైర్మన్ గా కొడారు వెంకటేశ్వర్లు, ను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు గ్రామ అఖిలపక్ష నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిండ్రాంతి హనుమంతరావు, చిలుకూరు గ్రామ అధ్యక్షులు సోందుమియా, కోదండ రామాలయ చైర్మన్ అచ్చిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ గరినె శేషగిరిరావు, పిఎసిఎస్ చైర్మన్ అలస కాని జనార్ధన్, అంబాల వెంకటేశ్వర్లు, వెంకటయ్య, గంగిరెడ్డి నాగిరెడ్డి, కస్తూరి సైదులు, కడియాల వెంకటేశ్వర్లు, పొందూరి రమేష్, శంబి రెడ్డి, లక్ష్మయ్య, వీరభద్రం, సిహెచ్. సుశీల, శ్రీను, ఎం. వెంకటి, జి. వెంకటేశ్వర్లు, బిక్షం, చేపూరి కొండలు, చంద్రయ్య, మస్తాన్, దశరథ, గోపయ్య, పాల్గొన్నారు.

## మహిళా సాదికారతే ప్రజా ప్రభుత్వ ధ్యేయం




**చింతపల్లి మేజర్ న్యూస్ః** మహిళా సాదికారతే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ. యాదయ్య గౌడ్ అన్నారు. సోమవారం వింజమూరు గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో మహిళా సంఘం సభ్యులకు ,మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రమేష్ గౌడ్, మహిళలు ఉన్నారు. అదేవిధంగా చింతపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ చీరలను ఆయా గ్రామ పంచాయతీ ఆవరణలో పంపిణీ చేశారు. గ్రామంలో ఉన్న ప్రతి సమభావన సంఘం సభ్యులకు చీరలు పంపిణీ చేసినట్లు ఆయా గ్రామ పంచాయతీల సెక్రెటరీ లు , వివోఏ లు తెలిపారు.

## జిల్లా అధికార ప్రతినిధిగా కోలా విక్రమ్ గౌడ్



**ఆలేరు, మేజర్ న్యూస్:** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్.హెచ్.ఆర్.సి) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆలేరులో నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించబడింది.జిల్లా కమిటీ అధ్యక్షులు ముక్కేర్ల బిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంస్థ భవిష్యత్ కార్యాచరణపై విస్తృత చర్చలు జరిగాయి.ఈ సమావేశానికి ప్రత్యేక అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సంస్థ లక్ష్యాలు,మానవ హక్కుల పరిర క్షణలో కమిటీ చేపడుతున్న కార్యక్రమాలు,ప్రజలకు అందించే సేవలు,భవిష్యత్ ప్రణాళికలపై ముఖ్య సూచనలు చేశారు.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా అధికార ప్రతినిధిగా కోలా విక్రమ్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్,జిల్లా ప్రచార కార్యదర్శి లక్ష్మణ్,స్టేట్ సోషల్ మీడియా సభ్యులు దిలీప్,కురిమేటి రాజకు మార్,పారునది రవికుమార్,దూడల సాగర్,గజ్జల శేఖర్,గంగాధరి సాగర్ పాల్గొన్నారు.